## రాష్ట్ర ప్రజలందరూ జగన్ పాలనను అసహ్యించుకుంటున్నారు- బికె.పార్థసారధి



మాట్లాడుతున్న బికె.పార్థసారధి

**పెనుకొండ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజలంతా జగన్ పాలనను అసహించుకుంటున్నారని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారది పేర్కొన్నారు. గురువారం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బికె.పార్థసారధి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కమిటీలతో



కార్యక్రమానికి హాజరైన టీడీపీ నాయకులు

9వ రోజు సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సైకో పాలనతో రాష్ట్ర ప్రతిష్ట దిగజారిపోయిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంకు బదులు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య వాదులు, మేధావులు ప్రతి ఒక్కరూ జగన్ పాలనపై విసుగు చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రస్తుతం ప్రజల చేతుల్లోనే ఉందని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థిని చికిత్స పొందుతూ మృతి



మృతిచెందిన విద్యార్థి ఫైల్‌ఫోటో

**బత్తలపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

పదవతరగతి సప్లమెంటరి పరీక్షలలో ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురైన విద్యార్థిని ఆత్మహత్యాయత్నంకు పాల్పడగా ఆసపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన సుధా వెంకటరమణ కుమార్తె సుధా స్రవంతి(16) ఇటీవల వెలువడిన పదవతరగతి సప్లమెంటరీ పరీక్షలలో మరోసారి ఫెయిల్ అయ్యిందన్నారు. దీంతో మనస్థాపానికి గురైన స్రవంతి ఈ నెల 12న గడ్డిమందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంభ సభ్యులు గమనించి స్రవంతిని వెంటనే బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుండి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు తెలిపారు. విద్యార్థిని తండ్రి ఫిర్యాధు మేరకు కేసునమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలు



గురజాడ అప్పారావు జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**పెనుకొండ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

గురజాడ అప్పారావు 160వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సిపిఎం కొట్టలలో ఈ వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమి మాట్లాడుతూ.. 19వ శతాబ్దంలో గురజాడ అప్పారావు దేశమంటే మట్టికాదు మనసులోయ్ కన్యాశుల్కం అనేక రకమైన రచనలను రచించి మహిళల హక్కుల కోసం ఆనాడే పెద్ద ఎత్తున ప్రచార ఆందోళన చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల వారికి మహిళల పట్ల పెద్ద ఎత్తున రచనలు చేసి మహిళలకు ఎంతో తోడ్పాటు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి నాయకులు హరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిఎం.గంగాధర్, స్థానిక ఐద్వా మహిళా నాయకురాలు నాగమణి,జయంతి, దివ్యభారతి, వ్యయసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటరాముడు, సిపిఎం పార్టీ సభ్యులు తిప్పన్న రమేష్, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా వైద్య సేవలు

**అగళి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.శివానంద ఆదేశాల మేరకు జగనన్న సురక్ష కింద ఇంటింటా వైద్య సేవలను పిహెచ్‌సి ఉద్యోగులు చేస్తున్నారు. బిపి, షుగర్‌తోపాటు రక్తం ఎంత శాతం ఉంది అనే విషయాన్ని పరీక్షించి అప్పటికప్పుడే విషయం చెప్పడంతోపాటు ఇంకా పెద్దగా రోగం ఉంటే ఈ నెల 30వ తేది అగళి ఉన్నత పాఠశాల ఆవరణలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అక్కడ చికిత్సలు చేయించుకుని మందులు తీసుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్ఎఫీమేల్ సుబ్బలక్ష్మి, ఎంపిహెచ్‌ఎ సిహెచ్‌ఓ శిరీష, ఆశావర్కర్లు మహాలక్ష్మి, వీణ, లక్ష్మిలు ఉన్నారు. ఇంటింటా వైద్య సేవలవల్ల బిపి, షుగర్ లాంటివి చెక్ చేస్తున్నామని తెలిపారు.

## చిగతుర్పిలో వినాయక నిమజ్జనం



వినాయక నిమజ్జనం నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు ప్రజలు డ్యాన్సులు, కేరింతలతో ఉత్సాహంగా వినాయకుణ్ణి సాగనంపారు, ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందాం

- స్వర్ణోత్సవ సంబరాల ప్రచార జాతలో యుటిఎఫ్
- హిందూపురం, పెనుకొండల్లో ప్రారంభమైన స్వర్ణోత్సవ సంబరాలప్రచార జాత



మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

**పెనుకొండ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం, ప్రభుత్వ పెన్షన్‌నిరక్షించుకుందాం అనే నినాదంతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఇప్పటికీ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిందని, ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగాజాతాలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతను కర్తవ్యాన్ని ఉపాధ్యాయులు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు కోరారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్



ప్రచార జాతకు స్వాగతం పలుకుతున్న యుటిఎఫ్ నాయకులు

స్థాపించి 50 సంవత్సరాలైన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలని కలుపుతూ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ఒక జాత, సత్యసాయి జిల్లా హిందూపురం నుంచి మరోజాత ప్రారంభమైందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 1974 ఆగస్టు 10 సమైక్యాంధ్ర కోసం, విచ్ఛిన్నకర ఉద్యమాలకు వయతిరేకంగా అవినీతికి వ్యతిరేకంగా ప్రజలందరికీ విద్య అందాలనే లక్ష్యంతో స్థాపించిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆ లక్ష సాధన దిశలో ఎంతో మంది అమరులయ్యారని, చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, దాచురి రామిరెడ్డి, మైనేని, గంగిశెట్టి పోలిశెట్టి, వత్సవాయి లాంటి ఎందరో మహోన్నతులు నిర్మించిన ఈ సంఘం నేడు ఉపాధ్యాయుల ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడిందని తెలియజేశారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఉద్యమం కోసం యుటిఎఫ్ పని చేయడం కాదు.. విద్యార్థుల యొక్క నాణ్యమైన విద్య అందించే దాని కోసం నిరంతరం ఉపాధ్యాయులు కృషి చేసే దాని కోసం పని చేస్తున్నామని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దాని కోసం ఓరియెంటేషన్ తరగతులు, 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్స్ లాంటివి కూడా ప్రచురిస్తూ ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా విద్య అభిమానులను, విద్యార్థుల అభిమానాన్ని యుటిఎఫ్ పొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రారంభంలో హిందూపురం సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. తదుపరి ప్రచార జాత ప్రారంభ సూచికగా బెలూన్లను, తారా జువ్వలను, పావురాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, గౌరవాధ్యక్షులు భూతన్న, రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, సీనియర్ కార్యకర్త నాగేంద్ర, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు నారాయణస్వామి, తహీర్ వలి, శివశంకర్, నాయకులు రమేష్, కృష్ణానాయక్, నరేష్ సోమశేఖర్, నబి, రామకృష్ణనాయక్, ఉపేంద్ర, అదిజినేష్, గాయత్రి, లావణ్య, గౌరమ్మ, జావీద్, నరసింహులు, పెద్ది రాజు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషకాహార మహోత్సవాలు

**మడకశిర టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కల్లుమరి సెక్టరు లోని ఎల్లోటి గ్రామం అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత వందనం కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా అధికారి ఆదేశాల మేరకు సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పోషకాహార మహోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా సిడిపిఓ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ.. పోషకాహారం ప్రాముఖ్యత గురించి గర్భిణీలకు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. శిశువు తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే తల్లి సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా, ఎదుగుదలకు తోడ్పాటు ఉంటుందన్నారు. దీతోపాటు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆమె సూచించారు. గర్భవతులు క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు అంగన్‌వాడీ సెంటర్‌లో ఇచ్చే పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని ఆమె తెలిపారు. గర్భవతులు సరైన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని, పిల్లలకు కూడా వేయించాలని తెలిపారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని అన్నారు. కరోనా వ్యాక్సిన్ ప్రతి ఒక్కరూ వేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శంకరమ్మ, ఎంఎస్‌కె అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉష, ఆయాలు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తచెరువులో "జగనన్నకు చెబుదాం"

**కొత్తచెరువు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువులో శుక్రవారం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 10 గంటలకు వెలుగు కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం ప్రారంభమౌతుందని, ఇందులో జిల్లా కలెక్టర్‌తో పాటు ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కార్తీక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల, డివిజన్ స్థాయి అధికారులు హాజరు కానున్నట్లు తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిళా బిల్లును స్వాగతించిన బిజేపి నాయకులు

**మడకశిర సెప్టెంబర్ 21 ప్రభాతవార్త;**

భారతదేశ ప్రధాని నారి శక్తి వందన్ మహిళా బిల్లును మంత్రివర్గం ఆమోదించి చట్టసభలలో పెట్టేందుకు మార్గం సుగమం చేసినందులకు బిల్లును స్వాగతిస్తూ బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ మరియు రాష్ట్ర మార్కెట్ యార్డు ఆర్‌బికె సెంటర్స్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ మరియు మడకశిర నియోజకవర్గ బిజేపి నాయకులు ధన్యదాదాలు తెలిపారు. పట్టణంలోని పెనుకొండ రోడ్డులో సుకన్య ఆసుపత్రి ఆవరణంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విక్టోరియా రాణి మరియు బిజేపి నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రశేఖర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మహిళా బిల్లు కోసం గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమైనాయని మోడి ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలను తెలియజేశారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం అధికారాన్ని కల్పిస్తూ చేసిన బిల్లులో పార్లమెంట్ అసెంబ్లీ స్థానాలలో ఎంపీలు ఎమ్మెల్యేలుగా పోటీచేయడానికి వీలుంటుందని అన్నారు. మహిళలకు తగిన గుర్తింపు నిచ్చిన ప్రధాని మోడీ చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మండల అధ్యక్షులు కవిత, మహిళా నాయకురాలు సుకన్య కవిత వనిత జ్యోతి పట్టణ కార్యదర్శి కెవిఆర్.గుప్తా, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డరంగేగౌడు, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు నారాయణప్ప, పట్టణ కార్యదర్శి శివకుమార్, మోర్చా జిల్లా కార్యదర్శి చిదానందనాయుడు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ, భానుదాస్, నరసింహ, శ్రీధర్, మెళవాయి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజేపి మహిళలు

## రాళ్లపల్లిలో తేదేపా నాయకుల రిలే నిరాహార దీక్ష



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న తేదేపా నాయకులు

**గుడిబండ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామంలోని మసీదులో తెలుగుదేశం పార్టీ ముస్లిం సోదరులు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తర్ సాబ్, తాలూకా మైనార్టీ సెల్ అధ్యక్షులు నజీర్ అహ్మద్, గుడిబండ మైనార్టీ సెల్ అధ్యక్షులు షబ్బీర్‌సాబ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా, తాలూకా మైనార్టీ సోదరులు మేము సైతం బాబుతో అంటూ నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా నిరాహార దీక్ష చేయడం జరిగిందని, ఈ సైకో ముఖ్యమంత్రి నుంచి ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాలని అలాగే చంద్రబాబునాయుడుకు మనోధైర్యాన్ని, ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి చంద్రబాబునాయుడుకు నాయకత్వాన్ని ప్రసాదించాలని అల్లాని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాళ్లపల్లి జామియా మసీదు ముతవల్లి సత్తార్‌సాబ్, నూరాన్‌సాబ్, రియాజ్, దాదు, నాసిర్, సనావుల్లా, నదీమ్‌బాషా, తదితర మైనార్టీసోదరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

- తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప



తేదేపా మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప

**గుడిబండ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గుడిబండ మండల కేంద్రంలో నిర్వహించే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేశారని ఈ అక్రమ అరెస్టు నిరసిస్తూ గుడిబండ మండల కేంద్రంలోని మాజీ ఎంపిటిసి కిష్టప్ప ఇంటి ఆవరణంలో గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టామని, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మహిళా బిల్లు చారిత్రాత్మకం



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**

నరేంద్ర మోడి గారి ప్రభుత్వం తీసు కొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకమని సత్యసాయి జిల్లా బిజేపి అధ్యక్షుడు జిఎం శఖర్ అన్నారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అసెంబ్లీ పర్యటలనో బాగంగా గురువారం ధర్మవరం అసెంబ్లి కన్వీనర్ గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో అయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. అంతకు ముందు పట్టణ అధ్యక్షుడు డిసన రాజు అధ్వర్యంలో యర్రకుంట సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాలుగా అమలుకు నోచుకోని మహిళా రిజర్వేషన్ బిల్లును నరేంద్ర మోడి ప్రభుత్వం నేరవేర్చింది అన్నారు.నిజమైన మహిళా సాదికారిత బిజేపితోనే సాధ్యం అని అన్నారు. విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. నరేంద్ర మోడి గారి జన్మదిన సందర్భంగా చేపట్టినటువంటి సేవా పక్షోత్సవాల్లో బిజేపి శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అసెంబ్లీ పరిధిలోని అన్ని మండల కమిటీలను,పోలింగ్ బూతులను పటిష్టం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి సాకే ఓబులేసు.జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్,పట్టణ రూరల్ ఉపాధ్యక్షులు డిస్ నాగరాజు,ఆరవింద్,గొట్లూరు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భారత అందుల క్రికెటర్ దీపికకు సన్మానం

**అమరాపురం, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త:**




భారత అందుల క్రికెటర్ దీపికకు సన్మానం దృశ్యం

భారత అందుల క్రికెటర్ దీపికను ఆమె స్వగ్రామమైన మండలం లోని తంబలహట్టి గ్రామం నందు స్థానిక నాయకులు గురువారం సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి,సర్పంచ్ తిప్పేస్వామి,సచివాలయ కన్వీనర్ రంగనాథ్, కార్పోరేషన్ డైరెక్టర్ గగన,ఎంపిటిసి ,యరాం,హౌసింగ్ ఏఈ గణేష్,స్థానిక నాయకులు నరసింహమూర్తి తదితరులు క్రికెటర్ దీపికతో పాటు ఆమె తండ్రి సన్న తిమ్మప్పను ఘనంగా సన్మానం చేశారు.భారత అందుల క్రికెట్ జట్టుకు ఎంపికైన దీపిక ఆస్ట్రేలియా అందుల జట్టుపై భారత అందుల జట్టు విజయం సాదించడంలో మంచి ప్రతిభ కనబరిచినట్లు వారు పేర్కొన్నారు.

## చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

- మండల జనసేన పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్



మాట్లాడుతున్న జనసేనా మండలాధ్యక్షుడు

**అమరాపురం,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును స్కిల్ డెవలప్మెంట్ స్కీం నందు అక్రమాలు చోటు చేసుకున్నట్లు సిఐడి పోలీసులు అరెస్టు చేయడం అప్రజా స్వామికం అని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్ ఆరోపించారు.ముఖ్యంగా రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.దీన్ని ఖండించడానికి జనసేన పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో టిడిపి,జనసేన పార్టీలు జతకట్టి రాబోయే ఎన్నికల్లో లగిన బుద్ది చెప్పడానికి ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తామని ఆయన పేర్కొన్నారు.మండల కేంద్రంలో ఇండియన్ పెట్రోల్ బంక్ ఆవరణం నందు జరిగిన టిడిపి రిలే నారాహార దీక్షకు ఆయన జనసేన కార్యకర్తలతో కలసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానిక ఆయన తన బద్దతు తెలిసి పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని తెలిపారు.

## ప్రాణాలైనా అర్పించి చంద్రబాబు నాయుడును రక్షించుకుంటాం

- మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి



టిడిపి నాయకుల రిలే నిరిహర దీక్ష దృశ్యం

**అమరాపురం,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన అమరాపురం నందు పెట్రోల్ బంక్ ముందు భాగాంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్బంగా ముఖ్య అతిదిగా పాలిగ్గన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అవినీతి అక్రమ పాలన సాగిస్తూ ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయాలనే సంకల్పంతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయించారని ప్రాణాలైనా అర్పించి తమ అదినేతను కాపాడుకుంటామని ఆయన పేర్కొన్నారు.చేయని నేరానికి చంద్రబాబు నాయుడును ఎప్ఐఆర్లో పేరు లెకున్నా కూడా కూడా అక్రమంగా అరెస్టు చేశారని ఆయన పేర్కొన్నారు.ప్రజా వేదికను కూల్చడంతో ప్రారంభమైన జగన్ పరిపాలన నలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో ఏ ఒక్క అభివృద్ధి అయినా జరిగిందాఅని ,ఒక పరిశ్రమ అయినా రాష్ట్రానికి వచ్చాయ అని నిలదీశారు.గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతి,యువకులను అదుకోవాలనే ఉద్ధేశంతో స్కిల్ డైవలప్మెంట్ స్కీంను ప్రవేష పెట్టి,లక్షలాది మంది నిరుద్యోగ యువతి,యువకులకు ఉద్యోగ భద్రత కల్పించిన మహా నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు.అతన్ని జైలు నుండి విడుదల చేసే వరకు ఉద్యమాలు అగవనీ గత 12 రోజులుగా మడకశిర నియోజకర్గంలోని అన్ని మండల కేంద్రాలలో,నియో.కవర్గ కేంద్రంలో నిరసనా కాఇర్యక్రమాలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్,జిల్లా కార్యదర్శి నరసింహామూర్తి, శివరుద్రప్ప,మాజి ఎంపిపి కృష్ణమూర్తి,మల్లికార్జున,డాక్టర్ కృష్ణామూర్తి,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమారన,మండల ప్రదాన కార్యదర్శి జయరాం,మారుతి ప్రసాద్,తమ్మడేపల్లి అనిల్ కుమార్,దాసరి సాదికారిక సభ్యులు రవి,ఉప్పార్లపల్లి శివకుమార్,నాగోనిపల్లి మంజునాథ్,నిరంజన్, జనసేన మండలాధ్యక్షుడు నవీన్ కుమార్,రఘు,కుమార స్వామి,తిప్పయ్య, మాజి ఎంపిటిసి శివకుమార్,ఎంపిటిసి ఓంకార్ స్వామి,రామచంద్ర,నిద్రగట్ట లోకేష్,దాదాపీర్,మంజునాథ్,శ్రీనివాస్ గౌడ్,రంగప్ప,క్లస్టర్ ఇంచార్జులు రవికుమార్,కృష్ణమూర్తి,తిమ్మన్న,మాజీ సర్పంచ్ హనుమంతరాయ,ప్రకాష్, రామన్న,మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు ఐటిడిపి అనుదంధ నాయకులు పాల్గొన్నారు.

## ట్రైల్ రన్‌గా ధర్మవరానికి చేరుకున్న వందే భారత్ రైలు

- స్వాగతించిన రైల్వే అధికారులు,ప్రయానికులు



వందేభారత్ రైలు దృశ్యం

**ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త:**

సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి వందే భారత్ రైలుగురువారం ఎదయం 11.15 నిమిషాలకు చేరుకుంది.ఈ సందర్బంగా రైల్వే అధికారులు, ప్రయాణికులు తమ అభినందన సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా స్టేషన్ మాస్టర్ నరసింహానాయుడు మాట్లాడుతూ ఈ ట్రైల్ రన్ వందేమాతరం రైలులో ఐపిఎఫ్ కుమార్,అసిస్టెంట్ ఆపరేషన్ మేనేజర్ గుంతకల్ పూర్వచంద్రరావు రావడం జరిగిందని తెలిపారు.తదుపరి రైలు 11 గంటల 20 నిమిషాలకు బెంగళూరుకు బయలుదేరిందని వారు తులిపారు. వందేమాతరం రైలు యేక్క ప్రాధాన్యత,దానివలన ప్రయాణికులకు కలుగు సౌకర్యలు,ఉపయోగాలను వారు తెలియజేశారు,ఈ వందేమాతరం రైలును చూడడానికి అధిక సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకోని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైల్వే ఆర్పిఎఫ్ జిఆర్పి రైల్వే పోలీసులు స్థానిక అధికారులు,పట్టణ ప్రజలు,ప్రయాణికులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు చేపట్టండి

- ఎంఈఓ-2 గోపాల్ నాయక్

**ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త:**




ఎంఈఓ మాట్లాడుతున్న దృశ్యం

పాఠశాల విద్యార్థులం దరికి నాణ్యమైన విద్యాను అందించేలా మరింత కృషి చేయాలని ఎంఈఓ గోపాల్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్బంగా గురువారం పట్టణంలోని వంశీకృష్ణ హైస్కూల్‌ను వారు ఆకస్మికంగా తనఖీ నిర్వహించారు.ఈ సందర్బంగా పాఠశాలలోని పలు రాకార్డులను వారు పరిశీలించారు.బస్సుల యేక్క ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను,వాటి కండిషన్లు కూడా వారు పరిశీలించారు.పాఠశాలలోని విద్యార్థుల యేక్క ఆడ్మిషన్ యేక్క వివరాలు ఆన్లైన్లో నమోదు అయ్యాయా?లేదా?అన్నప వాటిని కూడా క్షుణ్ణంగా పరిశీలించారు.పాఠశాలల విద్యార్థుల రక్షణకు గ్రిల్సు ఏర్పాటు చేయాలని మరింత విద్యాను అందించేందుకు క్వాలిఫైడ్ టీచర్లు కూడా నియమించాలని తెలిపారు.ప్రభుత్వ విద్యాశాఖకు అందించే అన్ని సంక్షేమ పథకాలను విద్యార్థులకు అందేలా కృషి చేయాలని తెలిపారు.మరో సారి నాపర్యటనలో ఎటెవంటిలోటుపాట్లు ఉండకూడదని వారు సూచిచారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బీరే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

**అమరాపురం,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని వినియక పూజా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.పాత పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వరసిద్ద వినియకుడు,పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన శ్రీ హిందూ మహాటణపతిల వద్ద ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్బంగా ఆయా వినియక కమిటిల సభ్యులు మాజి ఎమ్మెల్సీతో పాటు స్థానిక నాయకులను ఘనంగా సన్మాణించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నరసింహామూర్తి,మ్డల కన్వీనర్ గణేష్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.



విశేష పూజల దృశ్యం

